క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ మదర్ డెయిరీ, హయత్‌నగర్, ఆలిండియా రేడియో స్టేషన్, హైకోర్టు కాలనీ, ఆంధ్రకేసరి నగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి



వెంకట్‌రెడ్డి

పహాడీషరీఫ్: సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు ఇంట్లోని విలువైన వస్తువులు, నగదును బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలని బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన సాక్షితో మాట్లాడుతూ పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచాలని, బయట గేట్‌కు లోపల తాళం వేయాలని, ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని సూచించారు. ఊరికి వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. బయటికి వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్–100 లేదా 87126 62666 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

మహేశ్వరం: పెండ్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ నెల 12, 13న 22వ కబడ్డీ చాలెంజ్ కప్–2024 పోటీలను బాలకృష్ణమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, అంజిరెడ్డి, నవభారత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కబడ్డీ పోటీలు శుక్రవారం, శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000లతో పాటు జ్ఞాపికలను అందజేయనున్నారు. పోటీలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

చైతన్యపురి: డివిజన్‌లోని పలు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తను కోరారు. గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లోని సమస్యలను ఎమ్మెల్సీకి వివరించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దాసరి జయప్రకాష్, వంశీకృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ

ఇబ్రహీంపట్నం రూరల్: అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్‌పల్లిలో మాజీ సర్పంచ్ ఏనుగు సూజాత గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్‌రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లెలు పచ్చదనంతో వెల్లివిరియాలి

తలకొండపల్లి: మనిషి జీవనానికి చెట్లే ఆధారమని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ అనితా హరినాథ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిపారు. బీఆర్‌ఎస్ నేత సీఎల్ శ్రీనివాసుయాదవ్ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నా పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలను విరివిగా పెంచి గ్రామాలను పచ్చగా మార్చాలన్నారు. ప్రతి పల్లె పచ్చదనంతో వెల్లివిరియాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియ

తుర్కయంజాల్: అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పకడ్బందీగా చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. తుర్కయంజాల్‌లోని సెయింట్ పాల్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ కేంద్రాన్ని గురువారం ప్రత్యేక అధికారి సుందర్‌రావు తనిఖీ చేశారు. మున్సిపాలిటీలోని 24 వార్డుల నుంచి మొత్తం 19,362 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో గురువారం వరకు 16వేల దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తిచేశామని పేర్కొన్నారు. మరో 2 రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తిచేస్తామని తెలిపారు.

రోడ్లన్నీ అధ్వానం

- రాకపోకలకు అంతరాయం
- పట్టించుకోని జీహెచ్‌ఎంసీ అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు


వేంకటేశ్వర కాలనీలో ధ్వంసమైన రోడ్డు

హుడాకాంప్లెక్స్: రహదారులన్నీ అధ్వానంగా మారాయి. కాలనీలు, బస్తీలనే తేడా లేకుండా రోడ్లన్నీ ఘోరంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు కంకర తేలి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తుంటే.. మరికొన్ని ప్రాంతాల్లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు కారణవుతున్నాయి. వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా గుంతలు పడిన రహదారులకు మరమ్మతులు చేసే విషయంలో అధికార యంత్రాంగం విఫలమైందని పలువురు విమర్శిస్తున్నారు.

- వేంకటేశ్వరకాలనీ, బాపూనగర్, అంబేడ్కర్‌నగర్, భగత్‌సింగ్ నగర్ తదితర కాలనీల్లోని సీసీ రోడ్లు పాడైనా జీహెచ్‌ఎంసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.
- ముక్కుపిండి పన్నులు వసూలు చేసే అధికారులు కనీస వసతులను కల్పించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. అభివృద్ధి పనుల కోసం తవ్వకాలు జరిపి పనులు పూర్తయిన వెంటనే రోడ్లకు ప్యాచ్‌వర్క్‌లు చేయకుండా వదిలేస్తున్నారు.
- వేంకటేశ్వర కాలనీ రోడ్డు నంబర్–6లో రహదారి మధ్యలో గుంతలు పడి నడలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాపూనగర్ శివాలయం ముందు కంకర తేలిన రోడ్డుపై మురుగు నిలుస్తుందని, మురుగు నుంచి వచ్చే దుర్గంధం, దోమలతో ఇబ్బందులు తప్పడం లేదని ఆయా కాలనీలవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి

డివిజన్‌లో ఏ కాలనీలో చూసినా అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయి. సీసీ రోడ్లపై గుంతలు పడ్డాయి. రోడ్లపై వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. డ్రైనేజీ, త్రాగునీటి పైపులు వేసేందుకు తవ్విన రహదారులు ప్యాచ్ వర్క్‌లకు నోచుకోకపోవడంతో గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. రహదారుల మధ్యలో ఉండే మ్యాన్ హోల్ కవర్లు కుంగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలి.

– ధనంరెడ్డి, వేంకటేశ్వర కాలనీ


జేసీబీతో గుంతల పూడ్చివేత పనులు

గుంతలు పూడ్చారు

సాక్షి ఎఫెక్ట్..

బడంగ్‌పేట్: రోడ్డంతా గుంతలే.. శీర్షికన సాక్షి దినపత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి బడంగ్‌పేట మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించారు. కొత్త మునిసిపల్ కార్పొరేషన్ నుంచి అల్మాస్‌గూడ రాజీవ్‌గృహకల్ప వెళ్లే ప్రధాన దారిలో ఉన్న 23, 28 డివిజన్లలోని మారుతినగర్ రోడ్డు గుంతల మయంగా మారింది. డ్రైనేజీల పేరుతో అడ్డంగా తవ్విన బీటీ రోడ్డుపై పెద్ద గుంతలు పడటంతో వాహనదారులు, పాదచారులు, ద్విచక్రవాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై సాక్షిలో కథనం రావడంతో స్పందించిన అధికారులు జేసీబీతో తరలివచ్చి గుంతలను పూడ్చివేయించారు. పదిహేను రోజుల్లో సీసీ నిర్మాణ పనులు చేపడుతామని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాలనీవాసులు, వాహనదారులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం


క్రికెట్ ఆడుతున్న శ్రీశైలం గౌడ్

మహేశ్వరం: క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అమీర్‌పేట్ గ్రామ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో ఏపీఎల్ (అమీర్‌పేట్ ప్రీమియర్ క్రికెట్ లీగ్) పోటీలను స్థానిక ఎంపీటీసీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, క్రీడాకారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటా ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. యువత అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాయప్ప, కాంగ్రెస్ నాయకుడు చాకలి యాదయ్య, ఆవుల యాదయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం

మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి


స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం: ఇష్టంతో చదవితే లక్ష్యాన్ని సులువుగా ఛేదించవచ్చునని మాజీ ఎంపీపీ, ఆదిబట్ల కౌన్సిలర్ మర్రి నిరంజన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలుర, జిల్లా పరిషత్ బాలికల, రాయపోల్, దండుమైలారం, నాగన్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదవుతున్న విద్యార్థులకు ఆయన గురువారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, పేరెంట్స్‌కు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో మంచిగా రాణిస్తే వారి ఉన్నత విద్యకు తన సహకారం ఉంటుందని నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్‌రెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, కౌన్సిలర్లు భానుగౌడ్, సర్పంచ్‌లు బల్వంత్‌రెడ్డి, జగన్, ఎంపీటీసీలు అరుణ, జ్యోతి, కాంగ్రెస్ నాయకులు జగదీశ్‌యాదవ్, లక్ష్మణ్‌రావు, కమలాకర్‌రెడ్డి, గౌస్, ఫెరోజ్, కరుణాకర్‌రెడ్డి, సీతయ్య, మనోజ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ఎంఎస్‌ఆర్ యువసేన సభ్యులు మహేశ్‌గౌడ్, ధనరాజ్, శివగౌడ్, వంశీనాయక్, నానిరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న రాంపాల్‌నాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సుచ్చుగుట్టతండాలో గురువారం జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ ప్రారంభించారు. వారంరోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో పెద్ద సంఖ్యలో జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, స్థానిక నాయకులు రఘునాయక్, కుమార్‌నాయక్, శంకర్, సీతారాం, రాజేశ్, బద్దు, రమేశ్‌నాయక్, జైపాల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రవచనాలు చేస్తున్న గురూజీ అనిల్‌కుమార్‌జోషి తదితరులు

ఘనంగా అమావాస్య హోమం

కందుకూరు: మండలంలోని పులిమామిడి పరిధిలోని శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో గురువారం అమావాస్యను పురస్కరించుకుని బ్రహ్మశ్రీ గురూజీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం గురూజీ భక్తులకు ప్రవచనాలు చేసి ఆశీర్వాదాలు అందించి అన్నదానం చేశారు.


కొనసాగుతున్న హోమం

భక్తిశ్రద్ధలతో ఇరుముడి మహోత్సవం


ఇరుముడులు కడుతున్న జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి


ఇరుముడితో పదునెట్టాంబడి ఎక్కుతున్న అయ్యప్పలు


పడి వెలిగిస్తున్న అయ్యప్పలు

- బాలమణికంఠుడి ఆలయంలో సందడి
- భక్తులకు అన్నదానం

పహాడీషరీఫ్: మామిడిపల్లిలోని బాలమణికంఠ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఇరుముడి మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. 41 రోజుల పాటు నియమ నిష్టలతో మండల దీక్షను పూర్తి చేసుకున్న స్వాములు ఉదయం 10 గంటల నుంచి ఇరుముడులను కట్టుకున్నారు. అనంతరం పద్దునెట్టాంబడి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. 80 మందికి పైగా స్వాముల ఇరుముడుల కార్యక్రమం కావడంతో.. ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. వైష్ణాయి గ్రూప్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి, కార్పొరేటర్ సుక్క శివకుమార్, గురుస్వాములు జగన్‌మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోట్ల రంగనాథ్, చంటీ, రాజు, బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కోట్ల వెంకటేష్‌తో పాటు నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, ఎడ్ల వాసుదేవారెడ్డి, ధర్మారెడ్డి, గుర్జని సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శబరికి పయనం..

కందుకూరు: మండల పరిధిలోని కొత్తగూడలో గురువారం అయ్యప్ప మహాపడి పూజ, ఇరుముడి పూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు సాధ మల్లారెడ్డి, శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్పకు అభిషేకం, పడిపూజ, ఇరుముడి పూజ నిర్వహించారు. 21 మంది స్వాములు ఇరుముడులతో శబరియాత్రకు బయలుదేరి వెళ్లారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్‌ఆర్, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తదితరులు పడిపూజలో పాల్గొన్నారు.


కొత్తగూడలో అయ్యప్పకు అభిషేకం చేస్తున్న స్వాములు

పదవీ కాలాన్ని పొడిగించాలి

సర్పంచ్ గోదాదేవి

ఆమనగల్లు: రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల పదవీ కాలాన్ని పొడిగించాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు, శెట్టిపల్లి సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి కోరారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్‌ల పదవీకాలాన్ని ఆరు నెలలపాటు పొడిగించాలని కోరారు. సర్పంచ్‌ల పదవీకాలం ఈనెలాఖరుతో ముగియనుందని, సర్పంచుగా గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులతో అనేక పనులు చేపట్టడం జరిగిందని.. వాటికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆమె చెప్పారు. పదవీకాలం పొడిగించి రావాల్సిన బిల్లులను అందించాలని కోరారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కడ్తాల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటీ సీనియర్ సెకండరీ స్కూల్ వ్యవస్థాపకులు శేషగిరిరావు అన్నారు. ఆ స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలను గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు ఒలంపిక్ టార్చి వెలిగించి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతో 13 సంవత్సరాల క్రితం సీబీఎస్‌ఈ సిలబస్‌తో ఈ ప్రాంతంలో పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఫౌండర్ రమేశ్, ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయండి

ఆమనగల్లు: ఆమనగల్లు సింగిల్‌విండో కార్యాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ కోరారు. ఆమనగల్లు తహసీల్దార్ లలితకు ఈమేరకు వెంకటేశ్ పంపిన వినతిపత్రాన్ని సింగిల్‌విండో కార్యాలయ సీఈఓ దేవేందర్ అందించారు. ఆమనగల్లు పట్టణంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ గంప వెంకటేశ్ వినతిపత్రంలో వివరించారు. సింగిల్‌విండో కార్యాలయంలో ఆధార్‌సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు. సిబ్బంది పద్మాకర్‌రెడ్డి, అల్లాజీ తదితరులు పాల్గొన్నారు.



సందడి చేసిన విద్యార్థులు

వనస్థలిపురం: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూలు వనస్థలిపురం, కమలానగర్, హయత్‌నగర్, తుర్కయంజాల్ బ్రాంచిల రజతోత్సవ వేడుకలను బుధవారం రాత్రి ఓ ఫంక్షన్‌హాలులో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీ.హెచ్.గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని, ఈ పోటీ ప్రపంచంలో ఇతరులకు ధీటుగా రాణిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని అన్నారు. డీసీపీ బి.సాయిశ్రీ, విద్యాసంస్థ చైర్మన్ ఏ.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

విస్తరణ పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించటానికి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అధ్యయనం చేసి రహదారుల విస్తరణ చేస్తున్నట్లు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సరూర్‌నగర్ చెరువు కట్ట పై బ్రిడ్జి వెడల్పు పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్, గాంధి బొమ్మ తదితర ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు అదిగమించవచ్చన్నారు. ఈఈ శ్రీనివాస్, ఏఇ ప్రశాంతి, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి


పతకాలతో విజేతలు

మహేశ్వరం: మండల కేంద్రంలోని పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాల్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని గురువారం కార్యకర్తలు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఆయన చూపిన బాటలో పయనించాలని సూచించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. అంతకుముందు గడికోటలో యువ క్రాంతి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ ప్రముఖ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు శ్రీరామ్, రాజేశ్ పాల్గొన్నారు.